**సిగ్గంటే తెలీని చిన్న పిల్లలకు ఆచారం అంటూ సిగ్గుబిళ్ళలు కడుతుంటాం. సిగ్గు పడవలసిన పనుల్ని ఏమాత్రం సిగ్గు లేకుండా చేసే పెద్దవాళ్ళకు?**




వీధి తలుపు దబదబ కొడ్తూన్న శబ్దం విని, "ఎవరూ?" అంటూ వెళ్ళి, తలుపు గెడ తీసింది ఆశ.

అవతల నుంచున్న మనిషి నలభై యేళ్ళ ఆడమనిషి. జుత్తు పల్చబడి, ముఖం కళా, కాంతీ కోల్పోయి, కళ్ళు లోతుకుపోయి ఒళ్ళు యవ్వనాన్ని మరిచిపోయి, ఎండిన మోడు లాగా కనిపించిందామె ఆశకి. చంకలో రెండేళ్ళ పిల్లాడున్నాడు

వాడి వొంటిమీద బట్టల్లేవు. వాడుండుండీ కుయ్యిమని కుక్కపిల్ల లాగా మూలుగుతున్నాడు!

"భోజనా లయిపోయేయి. ఈ వేళవ్వడొస్తే, ఎట్లా?" అంది ఆశ కొంచెం విసుగ్గా.

ఆ మనిషి రాయి తగిలినట్టు చూసింది.

"నేను అడుక్కునేదాన్ని కానమ్మా" అంది పిల్లడివీపుమీద చేత్తో నివుర్తూ.

ఆశ కీసారి తగిలింది దెబ్బ. ఆశ్చర్య పోతూ చూసింది ఆమెని. ఆకారం బీదరా లనే చెబుతోంది. మాసి, మాసికలు పడిన చీరే, జాకెట్టూకూడా దరిద్రాన్నీ, దౌర్భా గ్యాన్నీ చూపిస్తోంచే. మరి, అలా అంటుం దేమిటని అనుకుంటూంచే.

"ఆయన్తో పనుండి వొచ్చేనండీ!" అందామె.

"ఆయనతోనా? ఆయనతో ఏం పనీ?'

"కొంచెం లోనికి రానివ్వండి. చెబు తాను." ఆశ అడ్డంగా నుంచుంది. లోపలికి వచ్చి, రమ్మందామెని. "మీ పేరు?" ఆశ. "నువ్వు" నుంచి "మీరు" లోకి మారిందామె ధోరణికి విస్తుపోతూనే.

ముందు గదిలో వున్న ఓ కుర్చీ యింకాస్త ముందుకి జరిపి, కూచోమంది ఆశ. "చెప్పండి?" అంది ఆమె కూచు న్నాక.

"నా పేరు జయమ్మండి. మా ఆయన గవర్నమెంటు ఆఫీసులో గుమాస్తా వుద్యోగం చేసేవారండి. మాకు నలుగురు పిల్లలండి. ఇద్దరు ఆడా, యిద్దరు మగా. అంతా చిన్నోళ్ళేనండి... పెదపిల్ల కింకా పదమూడేనండి."

ఆశ కీసోది వినడానికి బోరుగా వుంది. అయినా వింటోంది. జయమ్మ బొత్తిగా యాచకురాలు కాదని తెలిశాక ఆమెని ఏమైనా పరుషంగా అనడానికేదో అడ్డం వస్తోంది!

తను ఆయన ఆఫీసుకి వెళ్ళాక, భోజనం చేసి ఏదో నవల తీసి నాలుగు పేజీలు చదివి, విశ్రవస్తే కళ్ళుమూసింది. అంతలోనే తలుపు చప్పుడు! నిద్ర ఎగిరిపోయింది! ఈవిడ యింతకూ ఏమంటుంది?....

"చెప్పండి" అంది ఆశ ఆ మాట కాస్త వత్తిపలుకుతూ.

"చెబుతున్నాను.... మాకిప్పుడు పరిస్థితి బాగోలేదండి! పిల్లలంతా చిన్నోళ్ళు. నేనా ఆడదాన్ని. నాకా చదువు లేదు. ఎప్పుడో ఏదో ఏడో క్లాసు చదూకున్నానంతే...."

వంట గదిలో చప్పుడైంది. చంటిది తిన్నగా వుండదు! నిద్ర లేచి వుంటుంది. ఏదో ఒక పాడుపని చేస్తూనే వుంటుందది. ఆశ గబగబా లోపలికి వెళ్ళింది. తను అనుకున్నట్టే విజ్జీ వంట గదిలోకి వెళ్ళి యిందాకా కింద వదిలేసిన కంచం లాగి ఎత్తేసింది! విజ్జీని ఎత్తుకుని, కంచం టేబిలుమీద వుంచి, వంటగది తలుపులు దగ్గరగా వేసుకుని యివతలికి వచ్చింది ఆశ.

"చెప్పండి."

"తమరు మా కష్టాల్ని గట్టెక్కించాలి!" అంది జయమ్మ కళ్ళు నీళ్ళతో నింపుకుని.

"ఏం చెయ్యగలం మేము? మీ వారేదో జాబ్ చేస్తున్నారన్నారు గదా?"

"ఆయన వుంటే నాకీ పాటెందుకమ్మా?" అంది జయమ్మ.

ఆశ నిటారుగా అయింది.

"ఆయన చనిపోయేరు...." జయమ్మ చెంగుతో కళ్ళు తుడుచుకుంది.

"రోడ్డు మీద వొస్తావుంటే. బస్సు గుద్దేసి...."

రెండు నిమిషాలు ఇద్దరాడవాళ్ళనీ మూగవాళ్ళని చేశాయి. తేరుకుని, "ఎంత పనైంది!" అంది ఆశ.

"అవునమ్మా! ఆయనుంటే. వుద్యోగం చేస్తూంటే. నేనిలా రానమ్మా. వచ్చే జీతం మాకు అంతో యింతో బాగానె నడిపేది సంసారాన్ని. నా ఖర్మకొద్దీ ఆయన పోయేరు! నా పని యిప్పుడు తుపాన్లో చిక్కుకున్నట్టుంది!" అని, ఆగి—

"అమ్మగారు! మా ఆయన మీ వారు పని చేసే ఆఫీసులోనే పని చేసేవారమ్మా! ఆయన పోయేక, ఆఫీసు వాళ్ళు యిచ్చే డబ్బు మాకు రాలేదు.... అది రావాలంటే మీవారు చేస్తే అవుతుంది అని చెప్పేరు ఆఫీసులో నేను కనుక్కుంటే.... ఇప్పుడు అందుకే నేను తమ దగ్గరికి ఇల్లు వెతుక్కుంటూ వచ్చేనమ్మా!...."

ఆశ వింటోంది జాగ్రత్తగా. చెవులు జయమ్మ చెప్పేమాటలు ఆలకిస్తున్నాయి. మనసు శ్రీవారిగురించి తలపోస్తున్నది.

"హల్లో! ఆశా! ఇదేవిటో చూడు!" ఆఫీసునించి వచ్చి. చేతిలో పాకెట్టు చూపిసూ అన్నాడు జయదేవ్.

"నాకేం తెలుస్తుందదేమిటో?" ఆశ కొంచెం విసుగ్గా అంది.

"చెప్పలేవు కదూ?"

"ఉఁహు!"

"అయితే కళ్ళుమూసుకో! గట్టిగా మూసుకోవాలి! ఆఁ!.... ఒకటి రెండు, మూడు ఇప్పుడు తెరు!"

ఆశ చూసింది. అది అందమైన పాలరాతి రాధాకృష్ణుల విగ్రహం! కళ్ళు తిప్పుకోలేకపోయింది దాని మీంచి. అంతలోనే చిన్నగా నిట్టూర్చింది. "ఇదెలా కొన్నారు?" అడిగింది ఆశ్చర్యంతో. జయదేవ్ గర్వంగా తలెగరేసేడు. "ఎలాగో కొన్నాను. ఆ విషయం ఎందుకు నీకు?" అన్నాడు.

"నాకు తెలుసులెండి"

"వూ.... తెలిస్తే నోర్మూసుకో!" కసిరేడు, ఆ విగ్రహాన్ని టేబిలు మీద పెడుతూ.

ఆశ బాధపడింది. "నన్ను పెళ్ళి చేసుకున్నప్పుడు మీరేం చెప్పేరు? నాతో.... 'నేను చాలా నీతీ. నిజాయితీ గలవాడిని' అని చెప్పలేదూ? 'జీవితంలో నైతిక విలువలకి ప్రాముఖ్యత యిస్తాన'ని చెప్పలేదూ? అయినా అసలు మనకి ఏం తక్కువని? ఆస్తి వుంది! మీది పెద్ద ఆఫీసరు వుద్యోగం! బోలెడు జీతం! యిలా చేతులు చాచే అవసరం ఏమిటి?"

"ఆశా! చాలుగాని, యింకాపు!"

"ఛ! నాకిలాంటి పనులు ఇష్టంలేదండీ! నా అంతరాత్మ ఒప్పుకోదు! అయిందేదో అయింది. మరి, ఇలా చెయ్యొద్దు మీరు!"

జయదేవ్ మాట్లాడలేదు.

"అమ్మగారూ!" జయమ్మ రెండో సారి పిలిస్తేగాని, ఆశ ప్రస్తుతానికిరాలేదు. వులిక్కిపడి చూసిందటు.

"అమ్మగారు! నేను ఆఫీసుకి వెడితే. "ఇప్పుడు కాదు" అంటూ పొమ్మంటున్నారు....మీకు తెలీనిదే వుందమ్మా! నేను వివరంగా చెప్పక్కర్లేదు....ఏం యిచ్చేందుకూ నా దగ్గరేంవుంది? తవర్ని కలుసుకుని నా గొడవ చెప్పుకున్నాను. తవకి యిబ్బంది కలగజేస్తే క్షమించాల! అయ్యగారు యింటిదగ్గరయితే కొంచెం నా మాట ఆలకిస్తారని వొచ్చేను...."

"ఆయన వచ్చేక నేను మాట్లాడతాను.. మీరు వెళ్ళిరండి" అంది ఆశ.

జయమ్మ నమస్కారం పెట్టింది. పిల్లాడిని యెత్తుకుని వెడుతూ "ఎప్పుడు రమ్మంటారు?" అడిగింది.

"రెండ్రోజులు పోయేక రండి."

జయమ్మ వెళ్ళిపోయేక ఆశ తలుపువేసి చంటిదాన్ని పట్టుకుని వెళ్ళి మంచమ్మీద పడుకుంది. మనసంతా వికలంగా వుంది. కళ్ళు మూసుకుంటే నిద్దరాలేదు. పుస్తకం తీసింది. దృష్టిఅటు వెళ్ళలేదు. టేబిలుమీద రాధాకృష్ణులు చిరునవ్వు నవ్వుతున్నారు! ఆ హాసం పరిహాసంగా అనిపించింది ఆశకి. భర్త ఆశపోతుదనాన్ని, తన అశక్తతని వాళ్ళు హేళన చేస్తున్నట్టనిపించి, సిగ్గుపడింది. పౌరుషం వచ్చింది.

ఆశ కళ్ళు ఆ గది నాలుగు మూలలూ తిరిగేయి. టేబిలు మీద వున్న ట్రాన్సిస్టర్, గోడకి తగిలించిన కొత్త మోడల్ గడియారం- వాటిని బాధగా, విచారంగా చూసింది. రేడియో, వాచీలు రెండు వున్నాయివి ఎందుకు? ఎందుకు ఆయనకింత




మీరు నిత్యంప్రేమించే సువాసన
లావణ్యా
బ్యూటీ టాల్కమ్ పౌడర్
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

వివాహ సందర్భములో మిన్నగా ఆకర్షింపబడు
సొగసైన పెండ్లికూతురుకు పసందైన పట్టు చీరెలు
కంచి, ధర్మవరం, బెనారస్, ఆరణి, బెంగుళూరు, పోచంపల్లి,
గద్వాల పట్టుచీరెలు, మరియు పలురకాల చీరెలు, సరికొత్త డిజైన్లకు
సరసమైన ధరలకు దర్శించండి
మీ అభిమాన వస్త్రనిలయం
శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్సు, కొత్తగూడెం.

ఆశ ! ఇల్లు వస్తువుల్తో నింపి. బ్యాంకు డబ్బుతో నింపేద్దామనా ?!! తల్లైడా స్తి వుంది ! ఒక్కతే పిల్ల ! ఇంక పుటరని డక్టర్లు చెప్పేశారు కూడా ! గీవిని కడుపు కోసి తీసేరు ! అయినా ఇదేం బుద్ధి ఆయనకి ? తన కిలాంటి వంటే ఎంతో అసహ్యం !! ....

జయదేవ్ కారు షెడ్‌లో పెట్టి టకటక బూట్లు కొట్టుకుంటూ వచ్చేడు లోపలికి. బట్టలు మార్చుకుని-

"హాయ్ విజ్జీ" విజ్జీని ఎతుకన్నాడు.

"చచ్చేం ! మళ్ళా ఏదో వుంది కథ !" అనుకుంది ఆశ. జయదేవ్ అంత 'హాయ్'గా వచ్చేడంటే, జేబులో ఏదో పడిందన్న మాటే !!

"ఇదేమిటే ! దీన్నిలా వదిలేసేవు ! గౌనెయ్యి ! చెడ్డీతొడుగు !" అన్నాడు జయదేవ్.

"అదుంవదు వొంటిమీద గుడ్డవేస్తే, విప్పేసేదాకా ఏడుస్తుంటే. ఏం చేసేది ?" అంది ఆశ. విజ్జీని అందుకుని.

"సరేగాని కాఫీ యియ్యి !"

ఆశ కాఫీ యిస్తూ, జయమ్మ వచ్చిన విషయం చెప్పింది.

జయదేవ్ ముఖం చిట్లించుకున్నాడు.

"అదేమిటలా అయిపోయేరు ? ఆవిడని చూస్తే నాకెంతో బాధేసింగండీ ! పాపం ! ఆడది పైగా చదువుకూడాలేదు. పోనీ ఏదో చిన్నవుద్యోగమేనాచేసి. సంసారాన్ని గడుపుకొస్తుందంటే...."

అతను గ్లాసు ఇచ్చేసి బాత్రూంలోకి వెళ్ళిపోయాడు

ఆశ పళ్ళు బిగపట్టింది. అతను యివతలికి వచ్చేక మళ్ళీ అందుకొంది

"అలాంటి పరిస్థితిలో ...."

"అయితే ఏమిటంటావ్ నువ్వు ? నీతో రాయబారం పంపించిందేమిటది ?" గర్జించిన్నాడు జయదేవ్.

## మల్లెపందిరి

### చలిచీమల చేత జిక్కి

ఒకనాటి గొప్పతనం ఎల్లకాలం వుంటుందనుకోడం అహంభావం- తగని గర్వం. కోటీశ్వరుణ్ణనో, అధికారబలం నాకే వున్నాయనో గర్వించేవాడు ఆ బలహీనుల చేతిలో చిత్తైపోతాడు.

కథం లంబసటః సింహో మృగేణ వినిపాత్యతే,
గజో వా సుమహాన్ మత్తః శృగాలేన విహన్యతే॥

అని రావణుడి ధీమా

పొడవైన జూలుగల సింహం జింకచేత పడగొట్టబడుతుందా? మదించిన మహాగజం నక్కచేత చంపబడుతుందా? అంటాడు

ఆ ప్రశ్నకు సమాధానం ఏమి వచ్చిందో మనమంతా ఎరుగుదుం.

—సౌభద్ర


ధన మూల మిదం జగత్ అన్నది సామెత కాదు, ఇప్పటి నిజం!

సులభవాయిదాలలో అధికధనం!
పేదలకైనా ధనికులకైనా అవకాశం సమం!

తేదీ చూసి ఖర్చు రాదు!
మరి పొదుపు కోసం తేదీ ఎందుకు?
నేడే సభ్యులు కండి.

సంప్రదించండి:

| దీర్ఘకాల చీట్లు | | | | | |
|---|---|---|---|---|---|
| గ్రూపుపేరు | చీటీ మొత్తం విలువ | వాయిదాలు | సభ్యులు | నెలసరి వాయిదాలు | పాటు పరిమితి 5% కంపెనీ కమీషన్‌తో సహా |
| RCA | 1,00,000 | 40 | 40 | 2,500 | 30% |
| RCB | 50,000 | 40 | 40 | 1,250 | 30% |
| RCC | 30,000 | 30 | 30 | 1,000 | 30% |
| RCE | 15,000 | 30 | 30 | 500 | 30% |

RCF రావు చిట్‌ఫండ్ కంపెనీ
పెద్దిభొట్లవారి వీధి గవర్నరుపేట, విజయవాడ-520002. PHONE: 72287

DIMPLE

ఆశకి పీకెదాకా కోపం వచ్చేసింది. "ఏమిటంటున్నారు? రాయబారమా? ఆమాట అనడానికి మీకు నోరెలా వచ్చిందండీ? ఛఛ ఆవిడ పరిస్థితితెలిసికూడా.... దేనికేనా ఒక పరిమితి వుండాలి."

"ఆశా."

"ఎందుకా అరుపులు? చేస్తున్న నిర్వాహానికి పౌరుషం, కోపం ఒకటీ!" అనేసి గబగబా ఇంట్లోకెళ్ళిపోయింది.

జయదేవ్ కళ్ళు విప్పార్చి, నోరు వెళ్ళబెట్టి కూచుండిపోయాడలా.

* * *

విజ్జీ వీధి గడపలో నించుని వుండడం చూసి జయదేవ్ గబగబా వచ్చి, విజ్జీని ఎత్తుకుని ఇంట్లోకి వచ్చాడు.

"ఆశా! దీన్నిలా బట్టలన్నీ విప్పి వుంచేవేమిటి? ఈ సారలా కనిపించితే వూర్కోను! బొత్తిగా గుడ్డల్లేనివాళ్ళల్లా"

ఆశ విజ్జీని తీసుకుంది. "అది ఒంటిమీద వుంచుకోకపోతే, నేనేం చేసేది? కావలిస్తే మీరే తొడిగి చూడండి!"

"ఇలా తే!" జయదేవ్ చెడ్డీ తొడగబోతే విజ్జీ ఏడుపు లంకించుకుంది. చెడ్డీ తీసేసే వరకూ వూరుకోకపోతే జయదేవ్ కోపంతో దాని పిర్రమీద చిన్న దెబ్బ వేసి, ఆ ప్రయత్నం మానుకున్నాడు.


త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడెన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేపనము. 108 దేశాలలో వైద్యు లందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్ర చికిత్స అవసరముండదు!

1627 TG


"దీనికి అర్జంటుగా బిళ్ళ కొనాలి" అన్నాడతను.

"అదొోటి వుంచుతుందా అని...." ఆశ నవ్వసాగింది. భార్యతో శ్రుతి కలిపేడు జయదేవ్.

భోజనం దగ్గర జయమ్మ సంగతి యెత్తింది ఆశ. అతను మౌనంగా తింటున్నాడు.

"ఏమిటితని వుద్దేశం? ఏదయినా అలవాటు పడితే యింతేకాబోలు!! మరి వుచ్చం, నీచం అంటూ వుండవు!" ఆశ నిట్టూర్చింది. "మిమ్మల్నే! ఆవిడ వస్తానంది...."

"రమ్మన్నావా?"

"రమ్మనక? ఎలా పొమ్మంటాను? కొంచెం దయా, దాక్షిణ్యం వుండాలిమనిషి అన్నాక...."

"మొత్తానికి నీ అనుగ్రహం సంపాదించిందన్నమాట! హో! మంచి ప్లానే వేసిందే!" నవ్వేడు.

ఆశకి అతనివేపు చూడ్డానికి మనస్కరించక ముఖం తిప్పుకుంది.

చాలాసేపు మౌనంగా వుండిపోయింది. ఇలాంటివాడు దొరికాడేమిటి తనకి? తన ఆశయాలేమిటి? యితని వ్యవహారం ఏమిటి? ఆఖరికి ఒక నిర్భాగ్యురాలినించి కూడా లంచాన్ని ఆశించే నీచస్థితికి దిగజారిపోయేడేమిటి? తన మొగుడు? ఛీఛీ!

రాత్రి అతను దగ్గరికి చేరితే దూరంగా జరిగింది. ఆశ్చర్యపోతూ "అదేం?" అన్నాడు. "ఒంట్లో బాగోలేదా?" అడిగేడు ఆశ వులకలేదు. పలకలేదు

* * *

"అమ్మగారు!"

ఆశ ఉలిక్కిపడింది. తనీవిడికి ఏం చెప్తుంది? "నా మొగుడు నామాట వినలేదు" అని చెప్తుందా? "అతను నీ దగ్గర కూడా లంచం పుచ్చుకోక మానడట" అని చెప్తుందా? "మా వారికి బొత్తిగా సిగ్గులేదమ్మా! ఆయన సిగ్గూ, లజ్జా వదిలేశార్లే! అయినా ఈ రకం మనుషులికి అవి అక్కర్లేదుకదా!" అని అంటుందా???

"అమ్మగారు! అయ్యగారేం అన్నారండీ? మా ఆయన కాయితాలు చూస్తానన్నారాండి? ఆ డబ్బు వస్తుందాండీ? రాకపోతే, మేం అంతా వస్తుల్తో చచ్చిపోతావండమ్మా! ఆఖరికి మా పుట్టింటికి వెళ్ళడానిక్కూడా దారిఖర్చు లేదు.... మా నాన్న ఎప్పుడో చచ్చిపోయేడు. అమ్మ అన్నయ్య దగ్గరే వుంటోందమ్మా! అన్నయ్యకి కార్డు రాసినా జవాబులేదు.... అయినా వాడి దగ్గర చేరక తప్పదు.... ఇదిగో, ఈ డబ్బొస్తే అది పట్టుకొని వెడ్తేగాని మొఖం చూడడు వాడు...."

ఏం చెప్తుంది, ఆవిడికి?

జయమ్మ మరికొంతసేపు తన బాధ ఏకరువు పెట్టి, ఎలాగయినా, ఆఫీసరు గారికి నచ్చజెప్పమని బ్రతిమిలాడి వెళ్ళిపోయింది.

ఆశ గట్టిగా వూపిరి పీల్చుకుంది. విజ్జీ బంతిపట్టుకుని గెంతుతోంది నగ్నంగా.

* * *

"ఇదిగో చూడు! విజ్జీనిలా తీస్కురా!"

జయదేవ్ జేబులోంచి కాయితం మడత తీసి విప్పేడు. స్టీలుబిళ్ళ గుండ్రటిది! పెద్ద రూపాయికాసుకంటే కొంచెం పెద్దది. జేబులోంచే అతను ఒక మొలతాడుకూడా కొత్తది తీశాడు!

"బావుంది" అంది ఆశ.

ఆ రెండూ తీసుకుంది. "ఒక్కసారి కళ్ళు మూసుకుంటారా?" అంది.

"ఎందుకూ? ఓహ్! నాకేం బహుమానం యిస్తారో, అమ్మగారు?" అని కళ్ళు మూసుకున్నాడు జయదేవ్.

ఆశ చకచకా తన పని పూర్తిచేసింది. కాస్సేపట్లో మెడలో ఏదో తగిలి, జయదేవ్ వులిక్కిపడ్డాడు.

"ఊఁ! యిప్పుడు తెరవండి కళ్ళు!"

అతని ఎదురుగా అద్దం!! అందులో— తన మెడలో — అటూ, యిటూ మొలతాడుకి కట్టబడి — తళ తళా మెరుస్తోంది— బిళ్ళ!!

# నమ్మతగ్గ నిజాలు

ఇంగ్లండ్ రాజు "సర్ షైటవ్" (1816) సమాధి రాయి ఒక ఆఫ్రికా గొర్రె రూపంలో ఉంటుంది. ఎందుకంటే ఆ గొర్రె బొచ్చు మొట్టమొదటిసారిగా ఉపయోగించినది ఆయనేనట!

* * *

నెదర్లాండ్స్ రాజు (1584) పెంపుడు కుక్క అతను చంపబడిన తర్వాత ఆహారం, నీరు తీసుకోకుండా నిరాహారదీక్ష బూని చనిపోయిందట!

* * *

అల్జీరియాలోని మేడల పై అంతస్తులు కలపబడి వుంటాయట. దానివలన స్త్రీలు వీధులలో కనబడకుండా ఒక యింటినుంచి మరో యింటికి వెళ్తారట!

—బద్దిగం పాండురంగారెడ్డి, కరీంనగర్